క్లుప్తంగా

డ్రెయిన్ పరిశీలన

పాలకొల్లు సెంట్రల్: గతంలో కురిసిన వర్షానికి మార్కెటింగ్ యార్డు ప్రహరీగోడ కూలిపోయి మునిసిపల్ డ్రెయినేజీలో పడిపోవడంతో అప్పటి నుండి మురుగునీరు పారుదల లేక డ్రెయినేజీ అధ్వానంగా తయారైంది. స్థానిక ప్రజలు సమస్యను మునిసిపల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి దృష్టికి తీసుకువెళ్లగా శుక్రవారం ఉదయం అధ్వాన్నంగా ఉన్న డ్రెయినేజీని పరిశీలించారు. అనంతరం అగ్రికల్చరల్ మార్కెటింగ్ యార్డు సెక్రటరీతో ఫోన్‌లో మాట్లాడగా రెండు రోజుల్లో గోడ శిథిలాలు తీయిస్తానని ప్రస్తుతం సెలవులో ఉన్నానని ఏఎంసీ సెక్రటరీ కమిషనర్‌కు తెలియజేశారు. తాత్కాలికంగా అడ్డుగా ఉన్న చెత్తను తొలగించారు.

అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభం



అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ

పాలకొల్లు సెంట్రల్: అగ్నిప్రమాదాల వల్ల ఎక్కువగా ఆస్తి నష్టం కొన్ని సందర్భాల్లో ప్రాణ నష్టం కూడా కలుగుతుంటుందని నరసాపురం సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ తెలిపారు. శుక్రవారం స్థానిక యడ్లబజారు సెంటర్ నందు అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను సబ్ కలెక్టర్ సూర్యతేజ ప్రారంభించారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక వాహనంతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అగ్ని ప్రమాదాలు జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలను అందజేశారు.

నరసాపురంలో

నరసాపురం: వేసవిలో అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని నరసాపురం అగ్నిమాపకశాఖ అధికారి కె.రామ్మూర్తి సూచించారు. స్థానిక అగ్నిమాపకశాఖ కార్యాలయంలో అగ్ని ప్రమాదాల నివారణా వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు.అనంతరం అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు.

టాలెంట్ టెస్ట్‌లతో పోటీతత్వం



విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న దృశ్యం

యలమంచిలి: ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండల స్థాయిలో టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం వల్ల వారికి పరీక్షలంటే ఉండే భయం పోవడమే కాకుండా ఇతర విద్యార్థులకంటే బాగా చదవాలనే పోటీతత్వం పెరుగుతుందని ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గుత్తుల శ్రీనివాస్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా దొడ్డిపట్ల కాపు కల్యాణ మండపంలో శుక్రవారం ఎస్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో ఐదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కె.బాలకుమారి, భూపతిరాజు జవహర్‌లాల్ రాజు, కేవీ రామచంద్రరావు పాల్గొన్నారు.

కొమ్ముచిక్కాలలో మహిళల ఆందోళన

పోడూరు: కొమ్ముచిక్కాల పంటకాలువ వద్ద అరుంధతీపేటలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని శుక్రవారం పంచాయతీ వద్ద మహిళలు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు కొమ్ముచిక్కాల పంచాయతీకి వెళ్లి తాగునీటి సమస్య వారం రోజుల్లో పరిష్కరించాలని కార్యదర్శి పి.శ్రీనివాస్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో నాగరాజు బాలాజీ వర్మ, యరకరాజు పెద్దిరాజు, తానేటి సురేష్, కుచ్చర్లపాటి సత్య, దివ్య, భారతి, శేషారత్నం పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

యలమంచిలి: గంజాయి, నాటుసారా వంటి మత్తు పదార్థాలు తరలించడం, నిల్వ చేయడం, విక్రయించడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జాజుల విజయ్ నాగ ప్రసాద్ హెచ్చరించారు. బాడవ గ్రామంలోని శివాలయం సెంటర్‌లో శుక్రవారం ఆయన ఇటుక బట్టీల యజమానులు, కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇటుక బట్టీలలో బీహార్, పశ్చిమ బంగ్లా కార్మికులు అధికంగా పనిచేయడం, ఆ రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి తరచుగా గంజాయి రవాణా జరుగుతున్న నేపథ్యంలో కార్మికులకు అవగాహన కల్పించారు.

పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

పెనుగొండ: భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా పెనుగొండ పంచాయతీ సిబ్బందికి సీఐ జీవీవీ నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ యాదాల ఆశాజ్యోతిలు దుస్తులు పంపిణీ చేశారు. ప్రతీ ఏటా యాదాల ఇమ్మానుయేలు, చంద్రకాంతమ్మల జ్ఞాపకార్థం మాజీ సర్పంచ్ యాదాల ఆశాజ్యోతి, రవిచంద్ర దంపతులు దుస్తులు పంపిణీలో భాగంగా శుక్రవారం సిబ్బందికి అందించారు. గ్రంధి లక్ష్మీనారాయణ, మండా ప్రసాద్, బండారు కృష్ణ పాల్గొన్నారు.



మార్టేరు సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పెదపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కొంతేరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు



ఆచంట వేమవరంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

అంబేడ్కర్‌కు ఘన నివాళి

నరసాపురం: అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిన సమాజం భారతదేశంలో వర్ధిల్లాలని అంబేడ్కర్ మహాశయుడు కోరుకున్నారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని నరసాపురం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ముదునూరి టాక్సీస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ముదునూరి అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంబేడ్కర్ ఆశయ సాధనలో ముందుకు వెళుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, కనీసవేతనాల సలహామండలి డైరెక్టర్ బర్రి లీల, రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ డైరెక్టర్ నళినిజాన్‌కుమార్, డీసీసీబీ డైరెక్టర్ ఇంజేటి జాన్‌కెనడీ, పార్టీ కేంద్రపాలకమండలి సభ్యుడు పీడీ రాజు, షెడ్యూల్ సంక్షేమసంఘం అధ్యక్షుడు తిర్రే బాబూరావు, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు వైకేఎస్, సొసైటీ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కామన బుజ్జి. సీనియర్ నాయకులు చాగంటి సత్యనారాయణ, పప్పుల రామారావు, అడిదల శరత్, జడ్పీటీసీలు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాబ్జి, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, కోటిపల్లి దొరయ్య, కావలినాని, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు బూసరపు జయ, దొంగ మురళీకృష్ణ, కౌన్సిలర్లు ముసూడి రత్నం, సిర్రా కాంతమ్మ, పతివాడ మార్కెండేయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మిషన్‌హైస్కూల్ రోడ్డులో 1998 డీఎస్సీ అభ్యర్థులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అంబేడ్కర్ స్ఫూర్తితో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి తమకు ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు. ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బాలాకుమారి, షాలెంరాజు, టి.సుధాకర్, బూషన్‌బాబు, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. నరసాపురం కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుక నిర్వహించారు. బార్ అసోసియేషన్ హాల్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కామన బుజ్జి, వై.పణికర్, నల్లిమిల్లి జోసఫ్ పాల్గొన్నారు.



నరసాపురంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చీఫ్ విప్ ముదునూరి



జిన్నూరు పెదపేటలో ప్రసంగిస్తున్న ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్

పాలకొల్లు పట్టణంలో

పాలకొల్లు సెంట్రల్: అంబేడ్కర్ అన్ని వర్గాల వారికి ఆదర్శనీయుడని జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాసు అన్నారు. శుక్రవారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఎస్సీ కమిషనర్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, మునిసిపల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి, డిఈ సాంబశివుడు పాల్గొన్నారు. అలాగే పెదపేటలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్ పార్టీ నాయకులు గుణ్ణం నాగబాబు జై భీమ్ జెండా ఆవిష్కరించి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముచ్చర్ల శ్రీరామ్, డి దావీదు, మేడపాటి రవికుమార్ పాల్గొన్నారు. స్థానిక సబ్బేవారి పేటలో నిర్వహించిన అంబేడ్కర్ జయంత్యుత్సవాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీలు పాల్గొన్నారు. పీవీ రావు మాలమహానాడు ఆధ్వర్యంలో స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద అంబేడ్కర్ విగ్రహంద వద్ద నివాళులర్పించారు. రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు సూర్యవరప్రసాద్, బండి సుందరరామ్మూర్తి, చేరుగొండి పద్మకిషోర్, దేవ రాజేష్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యడ్ల శివాజీ, బోణం వెంకట్రావు, బీజేపీ ఆధ్వర్యంలో జక్కంపూడి కుమార్, కొల్లి ప్రసాద్ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు.

మొగల్తూరులో...

మొగల్తూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రామన్నపాలెం పంచాయతీ బండారుపేటలో ఏర్పాటు చేసి అంబేడ్కర్ విగ్రహాన్ని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బందిల ఏలీషా, ఎంపీటీసీ సభ్యులు అయితం ధనలక్ష్మి, ఆకన దొరబాబు, వర్దనపు విజయ్ కుమార్,బండారు వీరేష్ పాల్గొన్నారు. మొగల్తూరు గాంధీ బొమ్మల సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి సర్పంచ్ పడవల మేరీ, ఉపసర్పంచ్ బోణం నర్సింహరావులు నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, పడవల సత్యనారాయణ, కోనాల ప్రసాద్ పాల్గొన్నారు.మండల మాల మహానాడు అధ్యక్షుడు మైలాబత్తుల రాంబాబు ఆధ్వర్యంలో కొత్తపాలెం నుంచి మొగల్తూరు వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. రామన్నపాలెం పంచాయతీ పిట్టావారిపేటలో కొల్లాబత్తుల సత్యానందం, పిడకాలవారిపేటలో పులుసుగంటి జయరాజు, మైలాబత్తుల బండిరాజు, జక్కుల రవి, అడిదల ముత్యాలరాజు తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేపిపాలెంలో కొల్లాబత్తుల రవికుమార్, రాంపండు, కారుమించి జీవరత్నం, ఉల్లంపర్తి బులినర్సు తదితర నాయకులు నివాళులర్పించగా, కొత్తపాలెంలో వేగి బాబి, కోమటితిప్పలో పైడి రత్నరాజు తదితరులు నివాళులర్పించారు.

పెనుగొండలో..

పెనుగొండ: ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132 జయంతి సందర్భంగా ములపర్రు సీతారాముని చెరువులో చినమల్లం రహదారిలోనూ, ధ్యాన మందిరంలోనూ ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్నారు. రాజమండ్రి జడ్పీ బీరా శ్రీనివాస్ మాట్లాడుతూ చదవడం ద్వారానే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు నిజమైన నివాళులర్పించవచ్చునన్నారు. కార్యక్రమంలో పెనుగొండ ఎంపీపీ పుతినీడి వెంకటేశ్వరావు(పెద్ద), వైఎస్సార్ సీపీ నాయకులు వైట్ల కిషోర్ కుమార్, సంఘ పెద్దలు కొల్లి సాయి, ఊటాల చిరంజీవి, పెద్దిరాజు పాల్గొన్నారు. పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ, వైఎస్సార్ సీపీ నాయకులు, వడలిలో సర్పంచ్ కాసాని విజయలక్ష్మీ, సిద్ధాంతంలో సర్పంచ్ చింతపల్లి గనిరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కడలి గోవిందు, ఇలపర్రులో సర్పంచ్ దండు పద్మావతి, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, ములపర్రులో సర్పంచ్ మర్రే రాజేశ్వరి, సోమరాజు చెరువులో సర్పంచ్ దంపనబోయిన రూపవతి, దేవలో సర్పంచ్ నల్లూరి సత్యనారాయణ, సాక సుబ్రహ్మణ్యంల, వెంకట్రామపురంలో సర్పంచ్ పిల్లి అనంతలక్ష్మీ ఎస్సీ సెల్ మండల కన్వీనరు బళ్ల బద్రీ, జెంట్రీ శ్రీనుల ఆధ్వర్యంలోనూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆచంటలో జరిగిన పలు కార్యక్రమాలలో ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, కొడమంచిలిలో మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడుసుంకర సీతారామ్ గ్రామ సర్పంచ్ కోట సరోజిని, వైస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు వైట్ల కిషోర్‌కుమార్,ఎంపీటీసీలు ఉల్లం జ్యోతి రామనుజం, తప్పెట్ల విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు. ఎ.వేమవరంలో సర్పంచ్ జక్కంశెట్టి చంటి, ఉప సర్పంచ్ కొండేటి సురేష్ బాబు,మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. పెనుమంచిలి లో గ్రామ సర్పంచ్ గణిశల శేషవేణి,కందరవల్లిలో బోడపాటి బుల్లియ్య, భీమలాపురంలో మొల్లేటి రామకృష్ణ, పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: అట్టడుగు వర్గాలు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యావంతులు కావడం ద్వారా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్ పిలుపునిచ్చారు. జిన్నూరు పెదపేటలో స్థానిక యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు ర్యాలీని ప్రారంభించారు. ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, గ్రామసర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, ఉప సర్పంచ్ దండు వెంకట గోపాలకృష్ణంరాజు పాల్గొన్నారు.అలాగే పెనుమదం శివారు ఎస్ఆర్ఆర్‌పేటలో సొసైటీ చైర్మన్ వీరాస్వామి పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పోడూరు శివారు చంద్రరాజుచెరువులో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని శుక్రవారం గ్రామసర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు ఆవిష్కరించారు. ఆయనతో పాటు జెడ్పీఫ్లోర్‌లీడర్ గుంటూరి పెద్దిరాజు, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ చేకూరి సూరిబాబు, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు పాల్గొన్నారు. కవిటం లాకుల వద్ద నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచ్ చుట్టుగుల్ల పూర్ణిమ, ఎంపీటీసీ కుక్కల సూర్యనారాయణ, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ పడాల వెంకట సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: అంబేడ్కర్ జీవితం నేటికీ అనుసరణీయమని భీమవరం డివిజన్ జీఎస్టీ ఆఫీసర్ నేతల గంగాధరరావు అన్నారు. కొంతేరు లేత మామిడితోటలో జరిగిన అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక దళిత సంఘాల నాయకులతో కలసి ఆయన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్కు నరసింహారావు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై జాజుల విజయ్ నాగ ప్రసాద్, ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ వద్ద ఏఈ దున్న రాజీవ్‌లు అంబేడ్కర్ చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండలంలోని 32 గ్రామాలలో అంబేడ్కర్ జయంతి వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించారు.

స్ఫూర్తిప్రదాత అంబేడ్కర్



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: సమాజంలోని అందరికీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తి ప్రదాత అని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని యర్రంశెట్టివారిపాలెం పంచాయతీ బండారుపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్నిప్రసాదరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసాదరాజు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఆఫ్‌కాప్ చైర్మన్ అంద్రాజు చల్లారావు, డీసీసీబీ డైరెక్టర్ ఇంజేటి జాన్‌కెనడీ, దొంగ మురళీకృష్ణ, జేవీఆర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ చిరస్మరణీయుడు

పెనుమంట్ర: రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిరస్మరణీయుడని పెనుమంట్ర జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి అన్నారు. శుక్రవారం మార్టేరు సెంటర్‌లో ఆమె అంబేడ్కర్ విగ్రహానికి ఆమె సర్పంచ్ మట్టా కుమారితో కలిసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కర్రి వేణుబాబు, ఎస్సీ సెల్ నాయకులు చోడగిరి నాగేశ్వరరావు, మట్టారాము, బండి ప్రసాద్, జాలెం చందు పాల్గొన్నారు. గ్రామ స్వరాజ్యానికి అనుగుణంగా దేశంలోని తొలిసారిగా గ్రామ సచివాలయ వ్యవస్థను రూపొందించిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డిదేనని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి(వాసు) అన్నారు. శుక్రవారం జిల్లా కులవివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో పెనుమంట్రలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ముందుగా అంబేడ్కర్ సెంటర్‌లో, జెడ్పీ పాఠశాల ఆవరణలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక అధ్యక్షతన జరిగిన వివిధ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. అలాగే కులవివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు ఎంపీపీ చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమాలలో గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు చింతపల్లి మంగాదేవి, ఉపసర్పంచ్ భూపతిరాజు శ్రీనివాసరాజు, వైఎస్సార్‌సీపీ బహుజన కులాల నాయకుడు చింతపల్లి గురుప్రసాద్, పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలు భావితరాలకు ఆదర్శం

పాలకొల్లు అర్బన్: బాబా సాహెబ్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు భావితరాలకు ఆదర్శమని జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ అన్నారు. బాబా సాహెబ్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు వాడవాడలా ఘనంగా జరిగాయి. జెడ్పీ చైర్మన్ శ్రీనివాస్ అరట్లకట్టలోని దళితవాడలోనూ, అలాగే పాలకొల్లు శంభునిపేటలో అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ది నవచైతన్య అంబేడ్కర్ యువజన సంఘం ప్రోత్సాహంతో దివంగత గెడ్డం సంజీవరావు – కృష్ణమ్మ జ్ఞాపకార్థం కుమారుడు జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ గెడ్డం సునీల్‌కుమార్ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కవురు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కోట రత్నరాజు, మద్దా చంద్రకళ, పైలా రాజశ్రీ, నక్కా ప్రభాకరరావు, విల్లూరి రాజ్‌కుమార్, మెడవల రాజు పాల్గొన్నారు. పట్టణంలోని గాంధీబొమ్మల సెంటర్‌లో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూలపల్లి పెదపేట, చినపేట, భగ్గేశ్వరం గ్రామాల్లో జరిగిన అంబేడ్కర్ జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు పాల్గొని నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చిట్టూరి కన కలక్ష్మి, ఎంపీడీ సంగాని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 40మంది యువజనులు రక్తదానం చేశారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్ బాబు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భగ్గేశ్వరంలో అంబేడ్కర్ నవకళా యువజన సంఘం, భారతరత్న బీఆర్ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పట్టణ ఎస్సై సానబోయిన వెంకట ముత్యాలరావు ముఖ్య అతిథిగా పాల్గొని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత కవి కోలాటి చినపెద్దిరాజును, వైసీపీ నేత విప్పర్తి ప్రభాకరరావులను సంఘం తరపున సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ కొయ్యే చినమాణిక్యం, కొయ్యే లక్ష్మణరావు పాల్గొన్నారు. లంకలకోడేరు, శివదేవుని చిక్కాల, పోలమూరు, వడ్లవానిపాలెం, ఆగర్రు, దిగమర్రు గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించి అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని మార్కుపేటలో నూతనంగా నిర్మించిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆనందప్రకాష్ ప్రారంభించారు. కార్యక్రమంలో నక్కా ఇర్మియారాజు, పిట్టా దినేష్‌కుమార్, తోట రాజసింహ పాల్గొన్నారు.



శంభునిపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జెడ్పీచైర్మన్ కవురు శ్రీనివాస్



నవరత్నాలతో అందరికీ ఆర్థిక ప్రయోజనం



బాడవలో జరిగిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని 15వ వార్డులో జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ జగనన్న మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన 4 ఏళ్ల కాలంలో అమలు చేసన సంక్షేమ పథకాలను వివరించారు. వాటి పట్ల సంతృప్తిగా ఉన్నారా? అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. మా నమ్మకం నువ్వే జగన్ డోర్ స్టిక్కర్‌ను అతికించారు. ఆయనతో పాటు రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, చింతలపూడి పార్టీ పరిశీలకుడు గుణ్ణం నాగబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ తదితరులు పాల్గొన్నారు. భగ్గేశ్వరంలో జగనన్న మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు శుక్రవారం సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ సిద్ధాని మహేష్ కుమార్, పెచ్చెట్టి కోటేశ్వరరావు, అందే అంకయ్య, అందే మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: మండలంలోని చిన్నం వారి పాలెంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనరు నల్లిమిల్లి వేణుప్రతాపరెడ్డి(బాబిరెడ్డి) ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతీ ఇంటికీ వెళ్లి అందించిన సంక్షేమాన్ని వివరించారు. ఆచంట మండలంలోనూ శుక్రవారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ జోరుగా నిర్వహించారు.

యలమంచిలిలో..

యలమంచిలి: సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ అన్నారు. బాడవ గ్రామంలో శుక్రవారం జరిగిన 'జగనన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో ఆయన ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలపై సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఇలపకుర్తి లక్ష్మి, ఎంపీపీ రావూరి వెంకటరమణ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వినుకొండ చిన్న, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ రావూరి రామకృష్ణ పార్టీ నాయకులు ఇలపకుర్తి నరసింహారావు (పండు), వినుకొండ రవి, రావూరి వెంకట కోటి మురళీకృష్ణ (బుజ్జి), గవర చంద్రరావు, పొత్తూరి రంగరాజు, ఇంటి గంగాధర్, మేడిచర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

